www.suryaa.com
17 వ
సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,26 ఏప్రిల్ 2024


# స్వతంత్ర అభ్యర్థిగా కాకా కృష్ణ నామినేషన్




**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** వెనుకబడిన పోలవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళతానని స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి కాకా కృష్ణ స్పష్టం చేశారు. మండలంలోని కోటరామచంద్రపురం ఐటిడిఎ వద్ద ఎన్నికల రిటర్నింగ్ అధికారి మల్లవరపు సూర్య తేజకి కాకా కృష్ణ నామినేషన్ పత్రాలను గురువారం అందజేశారు. అనంతరం కాకా కృష్ణ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని కోయ అంకంపాలెం గ్రామానికి చెందిన కాక అర్జునుడు కుమారుడనని తెలియజేశారు.బీటెక్ చదువుకున్న తాను పోలవరం నియోజకవర్గం అసెంబ్లీ స్వాతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగినట్లు తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు తాను చేస్తున్న చిన్న ఉద్యోగానికి రాజీనామా చేసినట్లు ఆయన తెలియజేశారు. వెనకబడి ఉన్న పోలవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళతానని ధీమా వ్యక్తం చేశారు. ఆర్ అండ్ నిర్వాసితుల సమస్యలు, ఏజెన్సీ ప్రాంతంలో చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఉపాధి అవకాశాలకల్పనకు కృషి చేస్తామన్నారు. రైతులకు విత్తనాలు ఎరువులు,పంటకు గిట్టుబాటు ధర దక్కేలా చేస్తానని స్పష్టం చేశారు. బీటెక్ చదివిన తనకు అన్ని వర్గాల ప్రజలు తన గెలుపుకు కృషి చేయాలని కోరారు.

# వేలాది మంది వెంట రాగా నామినేషన్ వేసిన మంత్రి 'కొట్టు'





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** వేలాది మంది వెంట రాగా కాలినడకన వెళ్లి నామినేషన్ వేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి కొట్టు సత్యనారాయణ. గురువారం మధ్యాహ్నం 12:30 గంటల సమయానికి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి కే.చెన్నయ్యకు అందజేశారు.కొట్టు నామినేషన్ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలు, వార్డుల నుంచి ప్రజలు తండోపతండాలుగా ఉదయం 9 గంటల సమయానికే పార్టీ కార్యాలయానికి చేరుకోవడం మొదలైంది. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా కొట్టు నామినేషన్ కార్యక్రమానికి ఉరకలు వేసుకుంటూ ఉవ్వెత్తున తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, ఏపీ స్టేట్ ఆక్వా డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ వడ్డి రఘురాం నాయుడు, మాజీ ఎమ్మెల్యేలు ఈలి నాని, పసల కనక సుందరరావు, కొట్టు మురళి, కొట్టు విశాల్, కొట్టు బాల రాజేష్, కొట్టు నాగేంద్ర, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, సొసైటీల చైర్మన్లు, డైరెక్టర్లు, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డుల ఇన్చార్జిలు, దేవస్థానాలు, కార్పొరేషన్ల డైరెక్టర్లు, వార్డుల ఇన్చార్జిలు, పార్టీ ప్రెసిడెంట్లు, మహిళా ప్రెసిడెంట్లు, యూత్ ప్రెసిడెంట్లు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తోపాటు వేలాదిమంది ప్రజలు పాల్గొన్నారు.





# ఆఖరి రోజు పార్లమెంట్‌కు 8 నామినేషన్లు

**జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లాలో నామినేషన్లకు చివరి రోజైన గురువారం ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గానికి 8 నామినేషన్లు దాఖలయ్యాయని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ చెప్పారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా కావూరి లావణ్య 2 సెట్లు, పర్వతనేని చైతన్య కుమారి 1 సెట్, తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పుట్టా మహేష్ కుమార్ 1 సెట్, వై.ఎస్.ఆర్.సి పి పార్టీ అభ్యర్థులుగా కారుమూరి సునీల్ కుమార్ 2సెట్లు,వల్లూరు కీర్తి 1సెట్, భారతీయ జవాన్ కిసాన్ పార్టీ అభ్యర్థిగా కొండ్రు రాజేశ్వరరావు 1 సెట్, ఇండిపెండెంట్ అభ్యర్థిగా కందవల్లి జీవ దేవా దయాకర్ 1సెట్,నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా బోడే అజయ్‌బాబు1సెట్ నామినేషన్లు దాఖలు చేశారని కలెక్టర్ చెప్పారు.

## టిడిపి కన్వీనర్ కో-కన్వీనర్ల నియామకం




**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** కైకలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గా ముదినేపల్లికి చెందిన మాజీ ఎంపీపీ వీరమల్లు నరసింహరావు ను నియమిస్తూ అధిష్టానం ఉత్తర్వులను జారీ చేసింది. కో-కన్వీనర్ గా ముదినేపల్లికి చెందిన నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ ఇంచార్జ్ కొడాలి వినోద్‌ను నియమించినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెంనాయుడు ఉత్తర్వులను వారు అందుకున్నారు. ఈ సందర్భంగా ముదినేపల్లి,మండవల్లి,కైకలూరు,కలిదిండి మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు అభినందించారు.

## ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే టిట్కోళ్లకు వంతెన బాధ్యత నాది- గుడాల గోపి



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** పెంకిళ్ల పాడులో గల టిడికో నివాసితులకు సౌకర్యార్థం ఇప్పటికే కాలువపై వంతెనకు శంకుస్థాపన చేయడం జరిగిందని,2024సార్వత్రిక ఎన్నికల్లో తాను గెలిచిన తర్వాత వెంటనే వంతెన పనులు చేపట్టే బాధ్యత తీసుకుంటానని వైసిపి పాలకొల్లు నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు హామీ ఇచ్చారు, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేయాలని, పేదవారికి అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు మరిన్ని ఇచ్చే యోచనలో పనిచేస్తారని గోపి చెప్పారు,మిగిలిన గృహాలకు పనులు అనునిత్యం జరుగుతున్నాయని త్వరలోనే అందరికీ అందజేస్తారని చెప్పారు,

## బియ్యపు తిప్పలో వై.యస్.ఆర్ పార్టీలో చేరిక



**నరసాపురంరూరల్, మేజర్‌న్యూస్ :**మండలం లోని బియ్యపుతిప్ప పంచాయితి జనసేన పార్టీ ప్రెసిడెంట్ మల్లాడి లక్ష్మణ స్వామి కుటుంబ సభ్యులను జనసేన పార్టీ నుండి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి వారికి పార్టీ కండువా కప్పిన ఆహ్వానించారు. ఈ సందర్భంగా నియోజికవర్గ అసెంబ్లీ అభ్యర్థి, ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి మరల అధికారులకు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.పార్టీలో చేరిన వారిలో మల్లాడి లక్ష్మణ స్వామి వారి కుటుంబ సభ్యులుమల్లాడి ధనరాజు,మల్లాడి బాబురావుమల్లాడి శ్రీను తదితరుల ఉన్నారు.

## ఎన్నికల కమిషన్ నిబంధనలు కచ్చితంగా పాటించాలి



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** ఎన్నికల నిర్వహణలో ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల సాధారణ అబ్జర్వర్ ఎస్‌ఏ రామన్ సూచించారు. నూజివీడు ఆర్డీఓ కార్యాలయం ను రామన్ గురువారం సందర్శించి కార్యాలయంలో సి-విజిల్,ఎంసి.సి., వ్యయ పరిశీలకులు, తదితర విభాగాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్.ఏ.రామన్‌కు పూలమొక్కను అందించి ఆర్డీఓ భవాని శంకరి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రామన్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలు జారీ చేసిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు వాటిపై అవగాహన కలిగించాలన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారికి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలన్నారు.అభ్యర్థులుప్రజలనుఎటువంటి ప్రలోభాల కు లోనుచేయకుండా,ప్రశాంతవాతావరణంలో ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అధికార యంత్రాంగం చర్యలుతీసుకోవాలన్నారు.అభ్యర్థులుఎన్నికలప్రచార కార్యక్రమాలలో భాగంగా నిర్వహించే ర్యాలీలు, బహిరంగ సభలకు సంబంధించి ఖర్చులను సంబంధిత అభ్యర్థి ఎన్నికల ఖర్చుల ఖాతాలో నమోదు చేయాలన్నారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి సి.విజిల్, తదితర వాటి ద్వారా అందిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏ ఓ తేజోమణి , ప్రభృతులు పాల్గొన్నారు.

# శ్రావణమాసంలో సొంతింటి కల నెరవేర్చే బాధ్యత నాది

## - ఎమ్మెల్యే నిమ్మల

## సైకిల్‌పై పేపర్ వేసి నిరసన



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** పేదలు, మహిళలకు టిడ్కో గృహాలు ఇచ్చే బాధ్యత నాది-ఆగస్టు శ్రావణమాసంలో ఉచితంగా ఇచ్చే బాధ్యత నాదని ఎమ్మెల్యేనిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లులో పేదలు, మహిళలకు సొంత ఇంటి కల తీరేలా జగన్ ప్రభుత్వం టిడ్కో గృహాలను పూర్తి చేసిఇవ్వనందుకునిరసనగాగురువారం తెల్లవారు జామున ఆయన సైకిల్ పై ఇంటింటికి పేపర్ వేసి నిరసన తెలిపారు. దారి పొడవునా ప్రజలను పలకరిస్తూ సమస్యలను తెలుసుకున్నారు. మరో 30 రోజుల్లోమనకూటమి ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని అందరికీ మేలు జరుగుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో 90 శాతం పూర్తయిన ఇళ్లను ఈ ఐదేళ్ల జగన్ ప్రభుత్వం అరబస్తసిమెంట్,ఒకరూపాయి పని నోచుకోలేదన్నారు. గత ఎన్నికల్లో ఉచితంగా ఇస్తామని జగన్ హామీ ఇచ్చి మాట తప్పడమే కాకుండాబ్యాంకులకు ఇళ్లను తాకట్టు పెట్టి10లక్షలుచొప్పునరుణభారం మోపాడని విమర్శించారు.అమరావతి లో మొద్దునిద్రపోతున్నజగన్‌ను నిద్రలేపేందుకే ఆందోళన కార్యక్రమాలు దశలవారీగా చేపట్టినట్లు తెలిపారు. దీని ఫలితంగా కొద్దిమందికి కొద్దిమందికి మాత్రమే గృహాలను ఇచ్చారని, మరో 80 శాతం మంది వరకు మిగిలి ఉన్నారని తెలిపారు. ప్రజాగళం సభలో చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం అందరికీ ఉచితంగానే ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు.

# ధైర్యాన్ని కోల్పోవద్దు, ప్రలోబాలకు లొంగవద్దు

## వైసిపి అభ్యర్థి దూలం నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ




**కైకలూరు,మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ వైసిపి పార్టీ మండల స్థాయి సమావేశం స్థానిక సీతారాం ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. శాసనమండలి సభ్యులు-ధైర్యాన్ని కోల్పోవద్దు, ప్రలోభాలకు లొంగొద్దు, మీకు అండగా డిఎన్ఆర్‌తోపాటునేనుకూడా అందుబాటులో ఉంటానని అన్నారు, కానీ మన ఓటమి అభ్యర్థి ఎప్పుడు ఎక్కడ ఉంటాడో ఆయనకే తెలియదు అటువంటిమోసగాడి మాటలు విని మోసపోవద్దని తెలియజేశారు, ప్రతి వైసిపి కార్యకర్త మ్యానిపెస్టో ను ప్రజల ముందుకు తీసుకు వెళ్లాలని పేర్కొన్నారు. బివి రావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలతోపాటుజగనన్నప్రతి పేదవానికి సంక్షేమ పాలన అందిస్తున్నా రని, కానీ జగన్ చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక మాయ మాటలు చెబుతున్నారని,ఈ ప్రతిపక్షనాయుకులు గుర్తు పెట్టుకోవల్సింది ఏమిటంటే ప్రతి కార్యకర్త ఒక స్టార్ క్యాంపెనరే, ఒక్కొక్క కార్యకర్త 100 మంది జడ్పీటీసీలతోసమానని,(ప్రతిపక్షనాయుకుల)దగ్గర నాయకులె వరు లేక..డబ్బు మూటలతో ప్రలోబాలకు లోను చేస్తూ మాయ మాటలు చెప్పి లోబర్చు కుంటావని అన్నారు. ఈ మధ్యన రెడ్ బుక్ అని చెబుతున్నావ్.. ఆ రెడ్ బుక్ ను మడిచి డాష్ పెట్టుకో అని, నీ ఉడత ఊపులకు అదరం, బెదరం ఇక్కడ ఉన్నది జగనన్న సైన్యం. ప్రతి ఒక్కరు కలసి పనిచేసి జగనన్న గెలుపు కృషి చేద్దాం అన్నారు. వైసిపి అభ్యర్థి దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ జగనన్న నవరత్నాలు అంటూ అనేక సంక్షేమ పథకాలను 99శాతం ఎటువంటి దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా అందించిన ఘనత జగనన్నది

మరో రెండు రోజులలో విడుదలవ్వుతున్న మ్యానిపెస్టో ను ప్రజలు చేరవేసింది జగనన్న సైనికులుగా, కార్యకర్తలుగా మీరేనని, ఈ ఎన్నికల వరకు మీరు కష్టపడండి ఆ తరువాత అభివృద్ధిని నేను చేసి చూపిస్తానని, అలాగే ఈ ప్రతిపక్ష నాయకుడు గురుంచి మాట్లాడుకుంటే 2014 నుంచి చూస్తున్న ఇతని నీచ రాజకీయాలు, త్వరలో మా కార్యకర్తలే నీకు సమాధానం చెబుతారని "పెద్ద త్రాసు పాము చలి చీమల చేతి చిక్కి చచ్చినట్లు" నిన్ను తరిమికొడతారని ."మీదగ్గర డబ్బుంటే-మా దగ్గర ప్రజలున్నారు. మీ దగ్గర డబ్బుంటే- మా దగ్గర కష్టపడి పనిచేసే కార్యకర్తలున్నారని" 175కు 175 ఖచ్చితంగా సాధిస్తామని, జెండాలు అన్ని జత కట్టినమీకుతగినబుద్ధి చెబుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, మండల నాయుకులు, వివిధ గ్రామాల నాయుకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో నాయుడు అభిమానులు



**నరసాపురం,మేజర్‌న్యూస్ :**పట్టణంలోని 12వ వార్డులో ఎన్డీఏ కూటమి బలపరిచిన జనసేన యం యల్ ఏ అభ్యర్థి బొమ్మడి నాయకర్,బిజెపి ఎంపీ అభ్యర్థి భూపతి రాజు శ్రీనివాస వర్మలను గెలిపించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు అభిమానులుఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ తో కలిసి ప్రచారంలో పాల్గొని గాజు గ్లాసు,కమలం గుర్తులకుఓట్లు వేయవలసిందిగా అభ్యర్థించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇటు జగనన్న బలం-అటు దైవానుగ్రహం


### వైసిపి రెబల్ అభ్యర్థి

### హైకోర్టు న్యాయవాది తిరివీధుల శారద




**కైకలూరు, మేజర్‌న్యూస్ :** బలహీన వర్గాల వారి అభ్యున్నత కోసం నిరంతరం తలపిస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన జగనన్న ఆశీస్సులతో ఈ ఎన్నికల్లో నామినేషన్ వేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లి మండలం శ్రీహరిపురం గ్రామానికి చెందిన తిరి వీధుల శారద వైసిపి పార్టీ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. కైకలూరు తాసిల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి అందించినారు. అనంతరం మీడియా సమావేశంలో శారద మాట్లాడుతూ వైసీపీ పార్టీ స్థాపించిన దగ్గర నుండి పార్టీ కోసం త్రికరణ శుద్ధిగా పనిచేశానని అన్నారు. కరోనా సమయంలో గ్రామాల్లో స్వచ్ఛందంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేశానని ఇలా ఎన్నో కార్యక్రమాలు చేసేనన్నారు.ఇటీవల కాలంలో జగనన్న శారద ఫౌండేషన్ తరపున నియోజకవర్గం లోని కైకలూరు, కలిదిండి, ముదినేపల్లి, మండవల్లి మండలాల్లో నిరుపేద కుటుంబాల మహిళలకు స్వచ్ఛందంగా లక్ష చీరలు పంపిణీ చేశానని తెలిపారు. ఈ ఎన్నికల్లో జగనన్న నాకు కచ్చితంగా బీఫామ్ ఇస్తారన్న నమ్మకం నాకు ఉంది అని తెలిపారు . మీ అందరి ఆశీస్సులు దేవుని దయతో కైకలూరు గడ్డపై వైసీపీ జెండా ఎగరేసి జగనన్నకు గిఫ్టుగా ఇస్తానని హామీ ఇచ్చారు.

## చినజీయర్ స్వామిచే పుస్తకావిష్కరణ



**నరసాపురం, మేజర్‌న్యూస్ :** శ్రీ ఆదికేశవ ఎంబెరుమానార్ స్వామి వారి దేవస్థానము బ్రహ్మోత్సవాల్లో 3 వ రోజు గురువారం జరిగే పండిత సభలకు శ్రీశ్రీశ్రీ అష్టాక్షరీ సంపత్ కూమార్ రామానుజ జీయర్ స్వామి వారు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మంగళా శాసనాలు అనుగ్రహించారు. ఈ పండిత సభలో భగవత్ కృప ఆచార్య పురుషుల అనుజ్ఞ మంగళా శాసనాలు తో దాసుడు పుప్పాల వెంకట కృష్ణ మోహన్ గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం శ్రీశ్రీశ్రీ అష్టాక్షరీ సంపత్ కూమార్ రామానుజ జీయర్ స్వామి దివ్య హస్తాలతో "శ్రీకేశవప్రియ" అను 2024-2025 వార్షిక ఆలయ కార్యక్రమ వివరాలు తెలియ పరిచే పుస్తకం ఆవిష్కరణ చేయించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు ఆలయ వంశపారంపర్య ధర్మకర్త పుప్పాల ఆదినారాయణ ఆలయ కార్యనిర్వహణాధికారి చాగంటి సురేష్ నాయుడు భక్తులు తగిన ఏర్పాట్లు చేశారు.

## చిన్న వెంకన్న సన్నిధిలో దెందులూరు కూటమి టిడిపి అభ్యర్థి చింతమనేని



**ద్వారకతిరుమల,మేజర్‌న్యూస్:** దెందులూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శ్రీకాకుళంలో భి ఫారం తీసుకున్న చింతమనేని ప్రభాకర్ రావు కుటుంబ సమేతంగా గురువారం ఉదయం చిన్న వెంకన్న ఆలయానికి విచ్చేశారు ముందుగా వారు బంగారు వాకిటిన ప్రవేశించి స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలను సమర్పించారు.

## 5న రాజమండ్రిలో గౌడ,శెట్టి బలిజల సమావేశం



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని ద్వార్సనపాడు గ్రామంలో అఖిల భారత గౌడ సంఘం మండల అధ్యక్షుడు మిడత రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే నెల 5వ తేదీ న రాజమండ్రిలో కుడిపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో జరగబోయే గౌడ,శెట్టిబలిజ సభకు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని ఆయన ఆహ్వానించారు. అలాగే గ్రామంలో నియోజకవర్గ ఓటమి అసెంబ్లీ అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలుగా పురందేశ్వరి ని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పసుమర్తి సోమశేఖర్, గారపాటి మురళి, మద్దిపాటి సోమేశ్వరరావు,రేవూరి వెంకటేశ్వరరావు,గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిజెపి నాయకులు, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## డా.కామినేనికి మద్దతుగా నిలవాలి

### కూటమి అభ్యర్థి కామినేని తనయుడు వేణుగోపాల్



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్:**టిడిపి,జనసేన,బిజెపికూటమి అభ్యర్థిగాపోటీలో ఉన్నడాక్టర్ కామినేని శ్రీనివాస్‌ను గెలిపించాలంటూ ఇంటింటి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని కామినేని తనయుడు వేణుగోపాల్ కోరారు. మండలంలోని గురజ గ్రామలో మాజీసర్పంచ్ కామినేని వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఎన్నికల ప్రచారం చేశారు.ఈసందర్భంగా మూడు పార్టీల ఉమ్మడి మేనిఫెస్టో కరపత్రాలు అందజేశారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కూటమి బిజెపి అభ్యర్థిని గెలిపించెందుకు కమలం గుర్తుకు ఓటు వేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో .నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ ఇంచార్జ్ కొడాలి వినోద్,నాయకులువీరిశెట్టికొండలరావు, చెడిగఅప్పల రావు అడుసుమిల్లిరామకృష్ణ,పి.రమేష్,కె క్రాంతి,టి.నాగరాజు ,మురళీకృష్ణ,యుకిషోర్‌తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ పొందిన వారిచే సెప్టిక్ ట్యాంకులు క్లీన్ చేయించాలి

### మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కే.వెంకటేశ్వరరావు




**నరసాపురం,మేజర్‌న్యూస్** :సెప్టిక్ ట్యాంక్‌ల నిర్వహణపై జాతీయ స్థాయిలో సమీక్ష భారత దేశ వ్యాప్తముగా గురువారం కేంద్ర గృహ నిర్మాణ పట్టణ వ్యవహారాల శాఖ ఆధ్వర్యములో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించినారు. ఆంధ్ర ప్రదేశ్ నుండి నరసాపురం మున్సిపాలిటీ, బొబ్బిలి మున్సిపాలిటీ లు పాల్గొన్నాయి. ఇందులో పట్టణాలలోని సెప్టిక్ ట్యాంక్ ల నిర్వహణ గురించి వీటిని నిర్వహించే ప్రైవేట్ లైసెన్స్ ఆపరేటర్ లు తీసుకోవలసిన జాగ్రత్తలు , ప్రమాదాలు జరిగితే వారికి చెల్లించే జీవిత భీమా సౌకర్యాల పై సలహాలు , సూచనలను స్వీకరించడం జరిగినది. ఇందులో నర్సాపురం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వేంకటేశ్వర రావు, ప్రైవేట్ లైసెన్స్ ఆపరేటర్‌లు పాల్గొన్నారు. మంత్రిత్వ శాఖ అధికారులు అడిగిన సలహాలు , సూచనలకు ఆపరేటర్ కె.ఈశ్వరరావ్ సమాదానం ఇచ్చారు.
నరసాపురం పట్టణములో సెప్టిక్ ట్యాంక్ లను క్లీన్ చేసే 5 లైసెన్స్ వాహనాలు ప్రభుత్వం నిర్ణయించిన తక్కువ ధరలకు సెప్టిక్ ట్యాంక్ లను శుభ్రం చేయడం జరుగుచున్నదని కమిషనర్ తెలిపారు.ప్రైవేట్ వాహన దారులు రూ. 3500/–ల నుండి రూ.4500/– వరకు వసూలు చేస్తుండగా మున్సిపాలిటీ నుండి లైసెన్సు పొందిన 5 సెప్టిక్ ట్యాంక్ ల వాహణముల లైసెన్సు దారులు కేవలం రూ.2000/– ల నుండి 2500/– కే క్లీనింగ్ చేపట్టడం జరుగుచున్నది. ఈ వాహనములు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందించి ఉపాది కల్పించడమైనది.
ఈ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ సక్రమముగా నిర్వహిస్తున్న ముద్దర్ల వెంకటమ్మ, 4 గురు లైసెన్స్ వాహన దారులను మున్సిపల్ కమిషనర్, నరసాపురం వారు సత్కరించారు.పట్టణములోని గృహస్తులు అందరూ , వివిద పబ్లిక్ ప్రైవేట్ హాస్టల్ వారు హొటల్‌లు , లాడ్జల వారు వారి వారి సెప్టిక్ ట్యాంక్ లను అవి ఓవర్ ఫ్లో కాక ముందే ఈ లైసెన్సు పొందిన వారితో తక్కువ రేట్ల కెఎప్పటికప్పుడుశుభ్రం చేసుకొనవలసి నదిగా మున్సిపల్ కమిషనర్ కోరారు.



## నూజివీడులో 8 నామినేషన్లు

**నూజివీడు, మేజర్‌న్యూస్:** శాసనసభ ఎన్నికలలో నామినేషన్ల ఘట్టం గురువారం సాయంత్రం తో ముగిసింది. 8 మంది అభ్యర్థులు వారి నామినేషన్లను రిటర్నింగ్ అధికారి, నూజివీడు ఆర్డీవో భవాని శంకరి కి అందజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నూజివీడు శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు, తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా పెనమలూరు శాసనసభ్యుడు కొలుసు పార్థసారథి, కాంగ్రెస్ అభ్యర్థిగా మరిదు కృష్ణ, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా కుమార్, జాతీయ జనసేన పార్టీ అభ్యర్థిగా సోము వెంకట శివ పూర్ణచంద్రరావు, స్వతంత్ర అభ్యర్థిగా మందలపు శ్రీనివాసరావు, స్వతంత్ర అభ్యర్థిగామాజీశాసనసభ్యులుముద్రబోయిన వెంకటేశ్వర రావులు నామినేషన్లు దాఖలు చేశారు.

## మురికి కూపంగా మారిన మున్సిపాలిటీ... బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ సమస్యల వలయంగా మారిందని తాడేపల్లిగూడెం అసెంబ్లీ కూటమి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక 21,22,23,24 వార్డులలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. త్రాగునీటి సమస్య,డ్రైనేజీ సమస్య లతో మురికి కూపం గా మారిందన్నారు. సరైన పరిపాలన అందించకుండా కేవలం మున్సిపాలిటీ ని తమ అవినీతి సంపాదనకు కేంద్రంగా మార్చుకున్న కొట్టు సత్యనారాయణను ఇంటికి పంపించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను గెలిపించాలని కోరారు. 2014 నుండి 2019 వరకు వందల కోట్లతో మునిసిపాలిటీ ని అభివృద్ధి చేశామని తుది దశకు చేరిన పనులు సైతం నిర్వీర్యం చేసి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేసిన ఘనత స్థానిక శాసనసభ్యులకే దక్కుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వలవల బాబ్జి, భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ ఈతకోట తాతాజీ, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు పట్నాల రాంపండు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్, రామశెట్టి సురేష్ ,పాలూరి వెంకటేశ్వరరావు, వర్తనపల్లి కాశి, నరసి సోమేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## కనకదుర్గమ్మ తీర్థం మహెూత్సవం ఘనంగా సీతారాముల తెప్పోత్సవం





**పెనుమంట్ర,మేజర్‌న్యూస్** :పెనుమంట్ర గ్రామంలో రెడ్డి యూత్ లైన్స్ ఆధ్వర్యంలో ఘనంగా సీతారాముల తెప్పోత్సవం, కనకదుర్గమ్మ తీర్థం మహెూత్సవ వేడుకలు,సాంస్కృతికకార్యక్రమాలు శక్తి వేషాలు, బేతాళ డాన్సులు అనేక కార్యక్రమాలు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు, గరగ నూత్య ప్రదర్శన నిర్వహించారని తేతలి సుధీర్ రెడ్డి తెలిపారు కార్యక్రమాలు విచ్చేసిన, నరసాపురం పార్లమెంట్ వైఎస్ఆర్సిపి అభ్యర్థి గూడూరి ఉమా బాల, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్ పర్సన్, ఆచంట నియోజకవర్గ పరిశీలకురాలు, షర్మిలా రెడ్డి,ఆచంట వైఎస్ఆర్సిపియువనాయకులు చెరుకువాడ నరసింహారావు( నరేష్)పాల్గొన్నారు,ఈ కార్యక్రమాలు సజావుగా నిర్వహించడానికి సహకరించిన కమిటీ సభ్యులకు,పోలీస్ శాఖకు సుధీర్ రెడ్డి అభినందనలు తెలిపారు.


## మరింత మేలు జరగాలంటే మరోసారి జగన్‌కే పట్టం కట్టండి



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్:**జగనన్న పాలన చూసి ప్రతిఒక్కరూ తమ ఓట్లను ఫ్యాన్ గుర్తుకే వేయాలని ఆచంట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాధరాజు కోరారు. పెనుమంట్ర మండలం మార్టేరులో ఆయన రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మేడపాటి షర్మిలా రెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా రంగనాథ రాజు మాట్లాడుతూ నవరత్నాల్లాంటి సంక్షేమ పథకాలతో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేదల హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించుకు న్నారన్నారు. కుల మత వర్గ బేధాలు లేకుండా అర్హతే ప్రామాణికంగా నేరుగాఇంటికే సంక్షేమ లబ్ధి అందించిన ఘనత సీఎంవైఎస్‌జగన్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. ఇప్పుడున్న సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, ప్రజలకు మరింత మేలు జరగాలన్నా మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సీఎం కావాలన్నారు. ఈకార్యక్రమంలోఎంపీపీకర్రివెంకటవాసురెడ్డి (వాసు), జడ్పిటిసి కర్రీ గౌరీ సుభాషిణి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గడపగడపకు బొడ్డు నోబుల్

**కలిదిండి,మేజర్‌న్యూస్** :కలిదిండి వెంకటాపురం గ్రామం లోగడపగడపకు ఇండియా ఓటమి కాంగ్రెస్ అభ్యర్థి బొడ్డు నోబుల్ ఎన్నికల ప్రచారంలో గ్రామస్తులు స్వాగతం పలికి ఆప్యాయంగా పలక రించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశంలోనే పెద్ద పార్టీ అని అణగారిన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ అందించిందన్నారు. షర్మిలమ్మ ఆధ్వర్యంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందించే విధముగా ఆమె పని చేస్తారని అన్నారు. కైకలూరు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని మీరందరూ నన్ను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# జిల్లాలో గురువారం పార్లమెంట్‌కు 8, అసెంబ్లీకి 63 నామినేషన్లు దాఖలు

**ఏలూరు, మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లాలో నామినేషన్లకు చివరి రోజైన గురువారం మొత్తం 71నామినేషన్లు దాఖలయ్యాయి. పార్లమెంట్ కు 8 అసెంబ్లీకి 63 నామినేషన్లు దాఖలయ్యాయి.ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గానికి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా కావూరి లావణ్య2సెట్లు,పర్వతనేని చైతన్య కుమారి1సెట్, తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పుట్టా మహేష్ కుమార్ 1 సెట్, వై.ఎస్.ఆర్.సి పి పార్టీ అభ్యర్థులుగా కారుమూరి సునీల్ కుమార్ 2సెట్లు, వల్లూరు కీర్తి 1 సెట్, భారతీయ జవాన్ కిసాన్ పార్టీ అభ్యర్థిగా కొండ్రు రాజేశ్వరరావు 1 సెట్, ఇండిపెండెంట్ అభ్యర్థిగా కండవల్లి జీవ దేవాదయాకర్1సెట్, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బోడే అజయ్ బాబు1సెట్ నామినేషన్లు దాఖలు చేశారు. ఉంగుటూరు అసెంబ్లీనియోజకవర్గానికిజనసేన పార్టీ అభ్యర్థిగా పత్సమట్ల ధర్మరాజు,వై.ఎస్.ఆర్.సిపిపార్టీఅభ్యర్థిగాపుప్పాల శ్రీనివాస రావు, జాతీయ జనసేనపార్టీ అభ్యర్థిగా పెద్దపూడిధర్మ రాజు, ఇండియన్ లేబర్ పార్టీ అభ్యర్థిగా కనికెల్లిమురళికృష్ణ 1సెట్,స్వతంత్ర అభ్యర్థులుగా పత్సమట్ల భీమరాజు, పుప్పాలశ్రీనివాసరావు,బాతు నాగేశ్వరరావు, పుట్టా కుమార్, నల్లమిల్లి శంకరరావు ఒకొక్కసెట్ చొప్పున నామినేషన్లు దాఖలు చేశారు. దెందులూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా చింతమనేని ప్రభాకర్,ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా ఆలపాటి నరసింహ మూర్తి ఒకసెట్, ఆలపాటి రేవతి వెంకట చౌదరి ఒక సెట్ స్వతంత్ర అభ్యర్థులుగా ముళ్ళపూడి అశోక్ కుమార్ చౌదరి 2 సెట్లు ,పల్లి రమేష్ ఒక సెట్,అలగా రవికుమార్ ఒక సెట్, పేరిశెట్టి శివ నగరం ప్రసాద్ ఒక సెట్,కొనకళ్ల శ్రీనివాసరావు ఒక సెట్, జాతీయ జనసేన పార్టీ అభ్యర్థిగా చిలుకూరి ప్రభాకరరావు ఒకొక్క సెట్ చొప్పుననామినేషన్లుదాఖలుచేశారు.ఏలూరు నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగాబడేటి మీనా 2 సెట్లు, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా ఉప్పులూరి హేమ శంకర్ 2 సెట్లు, రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా మత్తే బాబీ 1 సెట్ , బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థిగా ఆందుగల రతన్ కాంత్ 1 సెట్, స్వతంత్ర అభ్యర్థులుగా పోలిశెట్టి తులసీరామ్ 1సెట్,మచ్చాపేదముసల నాయుడు 1 సెట్, నల్లమిల్లి ప్రసన్న కుమార్ 1 సెట్, రాజనాల శ్రీనివాసరావు 1 సెట్ నామినేషన్ లు దాఖలు చేసారు. పోలవరం నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థులుగా కాకా కృష్ణ, బాడిస బొజ్జి దొర, మొడియం శ్రీనివాసరావు, సిరియం సూరమ్మ, సోదెం ముక్కయ్య, బొరగం రాధ, ముచిక రంజిత్ కుమార్ అప్పలరాజు దొర , కర్రేదుల హేమమాలిని లు ఒకొక్క సెట్‌చొప్పునబహుజన సమాజ్‌పార్టీఅభ్యర్థిగామడకం వెంకటేశ్వర రావు 1 సెట్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థులుగా దువ్వెలా సృజన 2 సెట్లు, దువ్వెల ప్రవీణ్ కుమార్ 1సెట్, సున్నం ప్రియాంక 1 సెట్, జనసేన పార్టీ తరపున చిర్రి బాలరాజు1 సెట్, భరత్ ఆదివాసీ పార్టీ తరపున మొడియం శ్రీనివాసరావు 1సెట్, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తరపున బంధం బాలరాజు, జాతీయ జనసేన పార్టీ తరపున చిర్రి బాలరాజు 1సెట్ నామినేషన్లు దాఖలుచేశారు.

చింతలపూడి నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా సొంగా ఇసాక్ రాజు 1 సెట్, , ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా వున్నమట్ల రాకాడ ఎలిజా 1సెట్,వున్నమట్లజీవన్ ప్రభాకర్ కుమార్ 1 సెట్ వై.ఎస్.ఆర్.సిపిపార్టీఅభ్యర్థిగాకంభం విజయరాజు 1సెట్ ,ఇండిపెండెంట్ అభ్యర్థిగా తొర్లపాటి శ్రీనివాసరావు 1సెట్‌నామినేషన్లు దాఖలు చేశారు. నూజివీడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులుగా కొలుసు పార్థసారథి 2 సెట్లు, కోలురు నితిన్ కుమార్ 1 సెట్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థి గా మరీదు కృష్ణ 1సెట్,జాతీయ జనసేన పార్టీ అభ్యర్థిగా సోము వెంకట శివ పూర్ణచంద్రరావు 1సెట్,స్వతంత్ర అభ్యర్థులుగా మందలపు శ్రీనివాసరావు 1 సెట్ , కొలుసు కమల లక్ష్మి 1 సెట్, దురిశెట్టి అశోక్ కుమార్ 1సెట్,ఆముదాలఇసాకుఒక సెట్ నామినేషన్లు దాఖలు చేశారు. కైకలూరు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా కామినేని మనోరమ 1 సెట్, స్వతంత్ర అభ్యర్థులుగా చెన్నంశెట్టి సోమసుందరరావు, కొప్పుల విజయబాబు, బలే గణేష్, బడుగు సీత మహా లక్ష్మి, ఏ . సోమేశ్వరరావు, బడుగు భాస్కర రావు లు ఒకొక్క సెట్ చొప్పున నామినేషన్లు దాఖలు చేశారు.

## 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు 102 మంది 164 సెట్ల నామినేషన్లు

**భీమవరం,మేజర్‌న్యూస్:** నామినేషన్ల ప్రక్రియలో చివరి రోజైన గురువారం జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో దాఖలైన నామినేషన్ల వివరాలను జిలా కలెక్టరు సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు ...భీమవరం అసెంబ్లీ నియోజకవర్గంలో 8 మంది అభ్యర్థులు 8 సెట్లు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గంలో 15 మంది అభ్యర్థులు 16 సెట్లు నామినేషన్లను దాఖలు చేయడం జరిగిందినరసాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో ఏడు మంది అభ్యర్థులు ఏడు సెట్లు నామినేషన్లను దాఖలు చేయడం జరిగింది. ఆచంట అసెంబ్లీ నియోజకవర్గం లో 8 మంది అభ్యర్థులు 9 సెట్లు నామినేషన్లను దాఖలు చేయడం జరిగింది. తణుకు అసెంబ్లీ నియోజకవర్గానికి 6 మంది అభ్యర్థులు ఏడు సెట్లు నామినేషన్లను దాఖలు చేయడం జరిగింది.
ఉండి అసెంబ్లీ నియోజకవర్గానికి పదిమంది అభ్యర్థులు పది సెట్లు నామినేషన్లను దాఖలు చేయడం జరిగింది. పాలకొల్లు అసెంబ్లీ నియోజకవర్గానికి 13 మంది అభ్యర్థులు 16 సెట్లు నామినేషన్లను దాఖలు చేయడం జరిగింది.ఏప్రిల్ 18 నామినేషన్లు ప్రారంభమైన నాటి నుండి ఏప్రిల్ 24 వరకు (ఆదివారం మినహా) 35 మంది అభ్యర్థులు



91 సెట్లు నామినేషన్లను దాఖలు చేయడం జరిగింది. నామినేషన్ ప్రక్రియ చివరి రోజున గడువు ముగిసే నాటికి 67 మంది అభ్యర్థులు 73 సెట్లు నామినేషన్లను దాఖలు చేయడం జరిగింది. గురువారం వరకు ఏడు నియోజకవర్గాల్లో మొత్తం 102 మంది అభ్యర్థులు 164 సెట్లు నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## మాజీ మంత్రి పితాని కోడలు నాగ సాహితి ఇంటింటా ప్రచారం

**పెనుమంట్ర, మేజర్‌న్యూస్** : మాముదూరులో మాజీ మంత్రి ఆచంట టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి పితాని సత్యనారాయణ విజయాన్ని ఆకాంక్షిస్తూ పితాని సత్యనారాయణ కోడలు నాగ సాహితీ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మీ అమూల్యమైన ఓటును మీ అభ్యర్థి పితాని సత్యనారాయణ సైకిల్ గుర్తుకు ఎంపీ అభ్యర్థి కమలం గుర్తుకు ఓటు వేసి అఖండ విజయాన్ని చేకూర్చాలని ఓటర్లను అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలు మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి మహిళకు నెలకు పదిహేను వందల రూపాయలు, తల్లికి వందనం పథకం ద్వారా ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు, నిరుద్యోగ భృతి కింద మూడు వేల రూపాయలు, పింఛన్లు వృద్ధులకు నెలకు 4000 ఇంటి వద్దకే అందజేస్తామని నాగ సాహితీ ప్రచారంలో ప్రతి మహిళకు అర్థమయ్యేలా వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు మాముదూరు గ్రామంలో తాగునీటి చెరువు పచ్చగడ్డిల నిండి పోయిందని అసమర్థుల పాలనలో తాగునీటి చెరువు ఈ దుస్థితి దాపరించిందని మహిళలు పితాని నాగ సాహితీకి మొరపెట్టుకున్నారు. ఎన్నికల్లో పితాని సత్యనారాయణ



గెలిపించండి మావయ్యతో చెప్పిసమస్య పరిష్కరిస్తామంటూ మహిళలకు హామీ ఇచ్చారు.అభివృద్ధి సంక్షేమం పితాని సత్యనారాయణ తో సాధ్యమని, అఖండ విజయాన్ని చేకూర్చాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు మాధవి లత, బిజెపి మహిళా మోర్చా నాయకురాలు జనసేన వీర మహిళలు, తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమిలోకి కొనసాగుతున్న చేరికలు



**కలిదిండి, మేజర్‌న్యూస్** : కలిదిండి మండలంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు పోకల జోగిరాజు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మట్టగుంట, కొండంగిగ్రామాలకుచెందినవైయస్సార్ పార్టీనాయకులు పెద్ద ఎత్తున పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి ఎన్డీఏ కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ కమ్మిల విఠల్ తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ చేరిన వారిలో ఎంపీటీసీ పంచాయతీ వార్డు సభ్యులు చేరారు. వైసిపి నాయకులు చేసే విధి విధానాలు వల్ల ఇబ్బందులకు గురికావాల్సివస్తుంది అందువల్లే కూటమిలో చేరేమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వైదాని రాధాకృష్ణ, మాజీ డిసి వైస్ చైర్మన్ నాగిడి వీరబ్రహ్మం, పన్నాస వేణుగోపాల్ పంచాయతీ ఉపసర్పంచ్ కోకా తాతయ్య తిరుమాని పాండురంగారావు కొల్లాటి నాగరాజు తిరుమల శెట్టి లక్ష్మణరావు రాజనాల పరుశురామయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్‌కు అండగా నిలవాలి



**పెనుగొండ,మేజర్‌న్యూస్:**పేదలకు సంక్షేమంతో పాటు, రాష్ట్రాభివృద్ధికి పాటు పడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతీ ఒక్కరూ అండగా నిలవాలని మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు తనయుడు చెరుకువాడ నరేష్ రాజు అన్నారు. గురువారం పెనుగొండలోని 17 వార్డులోనూ, శ్రీరామ్ నగర్‌లోనూ నరసాపురం పార్లమెంటు వైఎస్సార్ సీపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు, ఆచంట నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు, నియోజకవర్గంలో రూ.1500 కోట్లు సంక్షేమాన్ని అయిదేళ్లలో పేదవాళ్లకు అందించారన్నారు. అదేవిధంగా రూ.700 కోట్లు అభివృద్ధి పనులు చేసారన్నారు. పెనుగొండలోనూ ఎన్నో అభివృద్ధి పనులకు టీడీపీ నాయకులు అడ్డంకులు కల్పించినా ముందుకు సాగడం జరిగిందన్నారు. అయిదేళ్లలోనే ఎంతో అభివృద్ధి చేసామన్నారు. మరిన్ని అభివృద్ధి పనులకు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీలు నక్కా పద్మ, మద్దింశెట్టి లక్ష్మీలు, ఏఎంసీ వైస్ చైర్మన్ తానేటి మల్లి, పంచాయతీ సభ్యులు ఆదిరెడ్డిసన్యాసిరావు, బళ్ల విజయలక్ష్మి చిన్న, పిల్లి చాముండి, పూతినీడి శ్రీను, మానుకొండ నీలిమాసునీల్, దొమ్మేటి దేవి రాజేష్, వెలగల శ్రీనివాస రెడ్డిలు పార్టీ నాయకులు పోడూరి రామయ్య, పలివెల శ్రీను, కండిబోయిన అయ్యప్ప, చరణ్‌రెడ్డి, తానేటి రాంబాబు, కోళ్ల అప్పారావు, రాపాక చిట్టిబాబు, నేలపూడి లక్ష్మణరావు, గుడాల ఏసు,నౌడు దుర్గారావు, నౌడు అంజి,ప్రకాశ్‌లు వర్రి సన్యాసిరావు, మండల సత్యనారాయణ, యాళ్ల శ్రీనులు పాల్గొన్నారు.